मन की बात 100
MANN KI BAAT 100

# మనసులో మాట

## మొదటి సంచిక



VOL.1

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**Edition I**

ISBN : 978-81-19242-24-5

© Amar Chitra Katha Pvt. Ltd, April 2023
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.



# మనసులో మాట

మొదటి సంచిక



# The Route to your Roots

When they look back at their formative years, many Indians nostalgically recall the vital part Amar Chitra Katha comics have played in their lives. It was **Amar Chitra Katha** that first gave them a glimpse of their glorious heritage.
Since they were introduced in 1967, there are now over **500 Amar Chitra Katha** titles to choose from. **Over 100 million copies** have been sold worldwide.
Now, Amar Chitra Katha titles are even more widely available in **1000+ bookstores all across India**. If you do not have access to a bookstore near you, you can also buy all the titles through our online store, **www.amarchitrakatha.com**. We provide quick delivery anywhere in the world. To make it easy for you to locate the titles of your choice from our treasure trove of titles, the books are now arranged in six categories.

**Epics and Mythology**
Best known stories from the Epics and the Puranas

**Indian Classics**
Enchanting tales from Indian literature

**Fables and Humour**
Evergreen folktales, legends and tales of wisdom and humour

**Bravehearts**
Stirring tales of brave men and women of India

**Visionaries**
Inspiring tales of thinkers, social reformers and nation builders

**Contemporary Classics**
The best of modern Indian literature

**Illustrations and Cover Art:** Dilip Kadam

**Production:** Amar Chitra Katha

AMAR CHITRA KATHA PVT. LTD

© Amar Chitra Katha Pvt. Ltd, April 2023
Facebook: The Amar Chitra Katha Studio | Instagram: @amarchitrakatha | Twitter: @ACKComics | YouTube: Amar Chitra Katha

Get access to Amar Chitra Katha's digital library on the **ACK Comics App**. Visit **digital.amarchitrakatha.com**

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**,
a unique learning platform that brings these stories to your school with a range of workshops.
Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.

2014 అక్టోబరు 38న భారత ప్రధాని నరేంద్ర మోడి దేశ ప్రజలకు ఒక విలక్షణమైన అంశాన్ని వివరించారు.

నా ప్రియమైన భారత పౌరులారా ! ఈ రోజు విజయ దశమి పర్వదినాన నా మనోభావాలను మీతో పంచుకోవాలనుకుంటున్నాను. ఈ ప్రక్రియ భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కనీసం నెలకు 1, 2 సార్లు అయినా మీతో మాట్లాడాలని నా సంకల్పం.



స్వామి వివేకానంద తరచుగా చెబుతుండే ఒక కథను మీకు వినిపిద్దామనుకుంటున్నాను.

ఒక ఆడ సింహం తన ఇద్దరు పిల్లలతో పాటు అడవిలో సంచరిస్తున్నది. ఒక గొర్రెల మందను చూసింది. గొర్రెల్ని వేటాడాలని మందుకు ఉరికింది. సింహం పిల్లల్లో ఒక పిల్ల తల్లిని అనుసరిస్తూ పరుగెత్తింది. ఒక పిల్ల మాత్రం వెనకబడిపోయింది. ఒక గొర్రె ఈ సింహం పిల్లను చూసి తన వెంట తీసుకువెళ్లి తన గొర్రె పిల్లలతో పాటు పోషించి పెంచింది. సింహం పిల్ల పెరిగి పెద్దదవుతూ తాను కూడా ఆ గొర్రెల మందలో ఒక దానినే అనుకుంది. అది సింహం పిల్ల అయినా గొర్రెలాగే మాట్లాడడం, తినడం, పరుగెత్తడం చేస్తుండేది. ఆ సింహం పిల్ల ప్రవర్తన అచ్చం గొర్రెపిల్ల లాగే ఉండేది.

కొద్ది సంవత్సరాల తరువాత తల్లి దగ్గర ఉన్న సింహం పిల్ల అడవిలో గొర్రెల మందలో ఉన్న తన సోదరుణ్ని చూడటం తటస్థించింది. తన కళ్ళను తానే నమ్మలేక పోయింది. ఒక సింహం గొర్రెలాగా ప్రవర్తించడం దానికి చాలా ఆశ్చర్యం కలిగించింది.

ఆ సింహం గొర్రెల మందలో ఉన్న సింహం దగ్గరకి వెళ్ళి "నీకు ఏం జరిగింది, నువ్వు వాళ్లలాగ మాట్లాడుతున్నావు, ప్రవర్తిస్తున్నావు, నువ్వు గొర్రెవు కావు సింహానివి' అని పలికింది. నేను వాళ్ళతో పాటు పెరిగాను అని చెప్పింది రెండో సింహం. వాళ్ళు నన్ను పెంచి పెద్ద చేశారు. అందుకే "నా అలవాట్లు, మాటలు, నా ప్రవర్తన వారి లాగే ఉంటాయి." అని చెప్పింది.



"నువ్వు నాతో రా! నిజంగా నువ్వు ఎవరో చూపిస్తాను అని పలికింది మొదటి సింహం.

ఆ సింహం తన సోదరుణ్ని ఒక బావి వద్దకు తీసుకువెళ్ళి అందులోని నీళ్ళలోకి చూడమంది. ఇద్దరి ప్రతిబింబాలు నీళ్లలో కనిపించాయి.

"చూసావు కదా ! నీ ముఖం నా ముఖం లాగే ఉంది. నువ్వు సింహానివి. గొర్రెవు కావు." అని చెప్పింది మొదటి సింహం.

ఇంతకాలం తాను గొర్రెనే అనుకుంటున్న సింహం గొప్ప ఆశ్చర్యానికి లోనయింది. తాను సింహాన్ని అని గ్రహించింది. ఆ ఆలోచన రాగానే కొత్త బలంతో, ఆత్మ గౌరవంతో ఒక్కసారి తల విదిలించి సింహంలాగే గర్జించింది.

మన భారతీయులు కూడా వారి శక్తి సామర్థ్యాలు ఏమిటో మరచిపోయారు. ఆత్మ గౌరవాన్ని ఆత్మ విశ్వాసాన్ని పునరుద్ధరించుకొని మన బలాన్ని మనం గ్రహించుకోవాలి. ఆ పని మీరు చేయగలిగితే మనం అభివృద్ధి సాధిస్తాం. మన దేశం సుసంపన్నమవుతుంది.


కొన్నేళ్ళుగా ప్రధానమంత్రి అట్టడుగు స్థాయి నుండి ఎదిగి గొప్ప నాయకులైన వారి కథనాలను తెరపైకి తెచ్చారు. వారంతా సాధారణ పౌరులు అయినప్పటికీ తోటి మనుషులు సుఖసంతోషాలతో జీవించడానికి కష్టపడి పనిచేసారు.
ఈ రోజు కర్ణాటకలోని దాసన్న దొడ్డి గ్రామానికి చెందిన కామెగౌడ గురించి చెబుతాను. అతడు ఒక గొ(ర్రెల కాపరి. మనుషులకు, జంతువులకు వేసవిలో నీటి సదుపాయం కల్పించడానికి 16 చెరువులు తవ్వించాడు.
సమాజాభివృద్ధికి కృషిచేస్తున్న అనేక సంఘాలను ఆయన సంఘటితం చేసి ముందుకు తీసుకువచ్చాడు.
బెంగళూరులో "మార్పుకోసం యువతి అనే సమూహం ఉంది. గడచిన 8 సంవత్సరములుగా వారు ఆ నగరాన్ని శుభ్రం చేయడానికి పనిచేస్తున్నారు. 3850 ప్రాంతాలను చక్కదిద్ది మంచి మార్పు తీసుకువచ్చారు. 150 మంది ప్రతి ఆదివారం ఈ బృందంతో కలిసి వీధులను శుభ్రం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. గోడలు, చెత్త కుప్పలు మొదలైన వాటిని పరిశుభ్రం చేస్తున్నారు. 'ఫిర్యాదు చేయడం మానేయండి, పని ప్రారంభించండి" అనేది వారి నినాదం.
స్వాతంత్ర్య సమరయోధులు తమదైన విలక్షణ రీతిలో చేసిన అపారమైన త్యాగాలను ప్రధానమంత్రి శ్రోతలకు గుర్తుచేశారు.
మన దేశంలో "775కు పైగా రైల్వే స్టేషన్లు స్వాతంత్రోద్యమంతో ముడిపడివున్నాయని మీకు తెలుసా? వాటిలో ఒకటి ఝార్ఖండ్రా ష్ట్రంలోని గోమో జంక్షన్. అక్కడి నుంచే సుభాష్చంద్రబోస్ మారు వేషంలో తప్పించుకొని జర్మనీకి వెళ్ళారు. మరొకటి ఉత్తర ప్రదేశ్ లోని కాకొరి రైల్వే స్టేషన్. అక్కడే విప్లవకారులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, చంద్రశేఖర్ ఆజాద్లు బ్రిటీష్ ఖజానా నుండి డబ్బు తీసుకువెళ్తున్న ఒక రైలును దోచుకున్నారు.
काकोरी
KAKORI
చాలా ఆసక్తికరమైన ఉదంతాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడి సైన్యానికి చెందిన రెండు శునకాలను ప్రశంసించారు. విడా, సోఫీ అనే ఈ శునకాలు తమ విధిని విశ్వసనీయంగా నిర్వర్తించాయి.
సోఫి : ప్రత్యేక సరిహద్దు దళానికి చెందిన శునకం
విడా : ఉతర కమాండ్లోని 'సెనిక శునకం
పేలుడు పదార్థాలను తయారుచేయడానికి ఉపయోగించే పరికరాలను సోఫి పసిగట్టింది. విడా అయిదు మందు పాతరలను, ఒక ప్రేలుడు గొట్టాన్ని కనుగొని సైన్యాన్ని ప్రమాదం బారినుండి రక్షించింది. మీ ఇంటికి ఒక కుక్క కావాలనుకుంటే భారతదేశానికి చెందిన కుక్కనే తీసుకొని పెంచండి. ఈ కుక్కలు తెలివైనవి, బలమైనవి. వాటిని పోషించడం చాలా సులభం. మనం భారతీయులమని గట్టిగా చెప్పుకుంటున్నప్పుడు అన్ని రంగాల్లోనూ అలాగే ప్రవర్తించాలి.
అతి త్వరలో 'మనసులో మాట 100వ సంచికను పూర్తిచేసుకుంటుంది. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని అనుసరిస్తూ భారతదేశం గురించి అపారమైన సమాచారాన్ని పొందుతున్నారు.

# కంటెంట్‌లు


| | | |
|---|---|---|
| 1 | యోగేష్ సైనీ | 6 |
| 2 | ఇస్మాయిల్ ఖత్రీ | 10 |
| 3 | రాజు | 13 |
| 4 | న్యురంగ్ మీనా | 16 |
| 5 | పోస్ మరియప్పస్ | 19 |
| 6 | కామెగౌడ | 21 |
| 7 | ప్రదీప్ సంఘ్వానీ | 24 |
| 8 | కామ్య కార్తికేయన్ | 27 |
| 9 | అన్వి జంజరుకియా | 30 |



యోగేష్ సైనీ
తరగతి గదిలో చాలా ఉత్సుకత నెలకొని ఉంది -
ఇక్బాల్! వచ్చే క్లాసులో పాఠం చాలా ప్రత్యేకంగా. ఉంటుదని నాయర్ సర్ చెప్పారు.
ఓ శ్రేయస్, అది తప్పకుండా ఒక తమాషా అయి ఉంటుంది. కప్పదాట్లు, కోకో ఆట లేదా . . .
ఇక్బాల్ తాను చెబుతున్న జాబితా పూర్తికాకముందే -
విద్యార్థులందరికీ శుభోదయం.
శుభోదయం.
సార్ ఇవాళ ఏ పాఠం చెబుతారు?
మీ ప్రశ్నకు సమాధానంగా ఒక ప్రశ్న అడుగుతాను. శ్రేయస్ నువ్వు మన్కీబాత్ గురించి విన్నావా?
నేను విన్నాను సార్. అది ఆకాశవాణి కార్యక్రమం. మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు మనతో మాట్లాడుతూ చాలా కథలు చెబుతుంటారు.
విద్యా ! చాలా బాగా చెప్పారు. ఆయన దేని గురించి మాట్లాడుతుంటారు
ప్రధానమంత్రి మన దేశం గురించి అద్భుతమైన కార్యాలు సాధిస్తున్న ప్రజల గురించి మాట్లాడుతుంటారు.
లక్ష్మి ! నువ్వు చెప్పింది పూర్తిగా వాస్తవం.

# యోగేష్ సైనీ


రాబోయే కొన్ని వారాల్లో మన్కీబాత్లో ప్రధానమంత్రి పేర్కొన్న వ్యక్తులు సాధించిన ఘనకార్యాల గురించి, వారి విశిష్టత గురించి చెప్పడానికి రోజుకి ఒక పీరియడ్ కేటాయిస్తాం. అలా మనం మాట్లాడుకోబోయే మొదటి వ్యక్తి మన నగరానికి చెందిన వారే. ఆయన పేరు యోగేష్ సైనీ.
నేను ఆయన గురించి విన్నాను. మన పాఠశాలకు వచ్చే దారిలో ఎగువ వంతెన గోడమీద ఆయన వేసిన చిత్రాలు ఉన్నాయి. నేను ప్రతి రోజు వాటిని చూస్తుంటాను.
సరిగ్గా చెప్పావు. గౌరి, ఆయన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అందంగా తీర్చిదిద్దుతున్న వ్యక్తి. ఆయన కథ మీకు చెబుతాను.
యోగేష్ అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో 20 సం॥లు నివసించి భారతదేశం తిరిగి వచ్చారు. ఒక రోజు లోధి గార్డెన్లో నడుస్తుండగా –
మనకు అందమైన ప్రదేశాలున్నాయి. కాని వాటికి ఆకర్షణీయమైన రంగులు లేవు. ఈ ప్రపంచమంతా అందమైన వర్ణాలతో ప్రకాశవంతం కావాలని నా కోరిక.
నా నగరాన్ని నేనే ఎందుకు రంగుల మయం చేయకూడదు. మొదట ఈ చెత్త డబ్బాలతో ఆ పని ప్రారంభిస్తాను. చిన్న స్థాయిలో ఒక పనిచేసి చూపిస్తే ఇతరులు కూడా నాతో కలుస్తారు.
తరువాత కొన్ని రోజుల్లో యోగేష్ న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వారి అనుమతి సంపాదించాడు. ప్రతి శనివారం వీధుల్లో తన కళను ప్రదర్శించసాగాడు. కాని –
ఒకరిద్దరైనా సరే పని ప్రారంభం కావాలి.

# మనసులో మాట


కొన్ని గంటల తరువాత –
చాలా అందంగా వుంది. ఇవి మామూలు చెత్త డబ్బాలంటే నమ్మశక్యంగా లేదు.
మనం అనుకుంటే ఏదైనా అందమైన దృశ్యం అవుతుంది.
మేం మీతో కలవొద్దా. మాకు కళలంటే చాలా ఇష్టం.
ART DAY
వాళ్ళు అలానే చేసారు. క్రమంగా అందులో పాల్గొనేవారి సంఖ్య పెరిగింది.
ఈ బృందానికి యోగేష్ "ఢిల్లీ వీధి కళ అని పేరు పెట్టాడు. ఢిల్లీ నగరంలోని చిన్న చిన్న బహిరంగ ప్రదేశాలను, నిర్మాణాలను అందంగా అలంకరించడం ప్రారంభమైంది. ఒక రోజు –
గోడలపై అందమైన చిత్రాలు వెయ్యడం ప్రారంభిందాడు.
చాలామంది కళాకారులు మనతో కలిసి పనిచేయడానికి అంగీకరించారు. రాజేంద్రనగర్ మురికివాడతో పని ప్రారంభిద్దాం.
కాని ఆ ప్రదేశం చాలా అపరిశుభ్రంగా ఉంటుంది.
అయితే ముందు మనం ఆ ప్రదేశాన్ని శుభం చేద్దాం.
ఆ మర్నాడు –
మీరంతా ఏంచేస్తున్నారిక్కడ?
మిత్రుడా ! గాభరాపడవద్దు. నీ దుకాణాన్ని ఇక్కడ ఇళ్ళను అందంగా కనిపించేటట్టు తీర్చి దిద్దుతాం.
కొన్ని రోజుల తరువాత -
నువ్వు నాతో అంగీకరిస్తున్నావా ! ఇప్పుడీ ప్రాంతమంతా చక్కగా కనిపిస్తుంది గదా!
నిజమే. మా ఇళ్ళన్నీ రంగులతో అందంగా కనిపిస్తున్నాయి.

# యోగేష్ సైనీ


గోడలమీది చిత్రాలతో ఢిల్లీ వీధి కళ నగరమంతా ప్రచారమయ్యింది.
తరువాత గాంధీజీ పై ఒక గోడ చిత్రాన్ని చేయాలనుకుంటున్నాను.


యోగేష్ అలాగే చేశాడు. యోగేష్ హస్త నైపుణ్యంతో నగరంలో చాలా గోడల పై భారత జాతిపిత వర్ణచిత్రాలు గోచరించాయి.


ఒక రోజు –
నాకు మంచి సమాచారం వచ్చింది. బెంగళూరులోని ఒక పెద్ద పాఠశాలను అలంకరించమని ఒక వ్యక్తి అడిగాడు.
అద్భుతం. అక్కడ మనం ఉండగా మరికొన్ని బహిరంగ ప్రదేశాల్లోని గోడలను కూడా అందంగా అలంకరించవచ్చు.


ఈ బృందానికి చాలా ప్రాజెక్టులు లభించాయి. కాలక్రమంలో పెద్ద సంస్థగా ఎదిగింది. గడచిన 9 ఏళ్ళలో 15 - 20 నగరా రాల్లో, మురికివాడలు, కారాగారాలు, వీధులు, రైల్వే స్టేషన్లు, పాఠశాలలు ఇంకా అనేక ప్రభుత్వ /ప్రైవేటు స్థలాలను అందంగా తీర్చిదిద్దారు.
మన చిన్న బృందం ఈ నగరాల్లో ఇంత గొప్ప కార్యం సాధించింది అంటే నమ్మబుద్ధి కావడం లేదు.
ప్రతి ఒక వ్యక్తి నగరం కోసం ఏమైనా చేయాలనుకుంటే దేశం మొత్తాన్నే మార్చవచ్చు.




* ధమడ్కా గుజరాత్లోని భుజ్ సమీపంలోని ఒక గ్రామం.
2001 లో భుజ్ కేంద్రంగా పెద్ద భూకంపం సంభవించింది.

# ఇస్మాయిల్ ఖత్రి


సరే, సరైన ప్రదేశం కోసం వెతుకుతాను.
తమ తెగ వారి అవసరాలను దృష్టిలో వుంచుకొని ఇస్మాయిల్ భుజ్కి దగ్గరలోనే ఒక మంచి ప్రదేశాన్ని ఎంపిక చేసాడు. అనంతర కాలంలో ఆ ఊరికి అజ్రఖ్ పూర్ అని పేరు ఏర్పడింది.
మన కళ ఇక్కడ అభివృద్ధి చెందుతుంది.
కొత్త చోట ఈ ప్రారంభం వారి వ్యాపారానికి సంతృప్తికరంగానే ఉంది.
. . . కాని కొద్ది కాలంలోనే కొన్ని సమస్యలు ఎదురయ్యాయి.
మీ నాన్న ఎక్కడ?
ఇస్మాయిల్ భాయ్ ! మా నాన్న ఇంట్లోనే ఉన్నారు. నిన్నపని ముగించిన తరువాత నుండి ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉంది.
అద్దకంలో ఉపయోగించే రసాయనాల వల్ల పనివారికి ఉబ్బసం, శరీరం మీద దురద వంటివి సంక్రమిస్తున్నాయి. వీళ్ళను ఎలా కాపాడగలం?


దీనికి సమాధానం ప్రకృతిలోనే లభించింది. ఖత్రిలు ఇప్పుడు వాడుతున్న రసాయనాలకు బదులుగా సహజమైన రంగులను ఉపయోగించడం ప్రారంభించారు.
వాహ్ ! ఈ ఎరుపు రంగు చాలా కాంతివంతంగా ఉంది.
ఇది ఒక చెట్టు వ్రేళ్ళనుండి తయారైంది. దీని వల్ల శరీరం మీద దురదలు గాని, దద్దుర్లు గాని రావు.
ఆ విధంగా, అజ్రఖ్ ప్రింటింగ్ యొక్క మరణిస్తున్న కళారూపం ఒక వ్యక్తి మరియు అతని సంఘం యొక్క ప్రయత్నాల ద్వారా పునరుద్ధరించబడింది.
ఇప్పుడు ఈ అజ్రఖ్ అద్దకానికి చాలా గిరాకీ ఉంది. ఈ వృత్తిలో నైపుణ్యం గల వారు విభిన్న వస్త్రాలపై ఆధునిక పద్ధతుల్లో ప్రయోగాలు చేస్తున్నారు.
ఈ కళను సంరక్షించి ప్రోత్సహించినందుకు ఇస్మాయిల్ ఖత్రికి 2003లో లీసెస్టర్లోని డి మోంట్ఫోర్ట్ విశ్వ విద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు.
ఇస్మాయిల్ క్రుషిని గుర్తించి ఐక్యరాజ్య సమితి లోని యునెస్కో సంస్థ ఒకప్రతిభా జ్ఞాపికను ప్రదానం చేయగా, మన దేశంలో జాతీయ స్థాయి యోగ్యతా పత్రం కూడా లభించింది.
డా॥ ఇస్మాయిల్ కృషి కుమారులు, మనుమలు అదే వృత్తిని సాగించగా, ఇప్పుడు అతని కుటుంబంలోని 11వ తరం వారు అజ్రఖ్ బ్లాక్ ప్రింటింగ్ను వారసత్వంగా కొనసాగిస్తున్నారు.




• పఠాన్కోట పంజాబ్ లోని ఒక నగరం.

# మనసులో మాట



నిరాశతో, నిస్పృహతో ఉన్న రాజుకు భిక్షాటన తప్పనిసరి అయింది.
నా అన్నలకు వారి కుటుంబాలు ఉన్నాయి. వారికి నేను భారం కాదలచుకోలేదు. అయితే జీవితంలో నేను ఓడిపోకూడదు.




అయ్యా ఒక రూపాయి ఇస్తారా.
ఇక్కడ నువ్వు ఉన్నావా .




రాజు ధంగ్ రోడ్డులో రోజు విడిచి రోజు కూర్చొని అడుక్కుంటున్నాడు. ప్రజలు మంచి వాడుగా కనిపిస్తున్న యువకుణ్ని గుర్తించి ఉదారంగా డబ్బులు యివ్వసాగారు.
నేను రోజుకి కనీసం 500 నుండి 700 రూపాయల వరకు సంపాదిస్తున్నాను నా అవసరాలకు 200 చాలు. మిగతాది పొదుపు చేసి యితరులకు సహాయం చేస్తాను.




ఆ విధంగా అవసరంలో ఉన్న యితరులకు రాజు సహాయం చేయడం ప్రారంభించాడు.
తమ్ముడూ మాలాంటి పేదలకు ఆడ పిల్లల పెళ్ళిళ్లకు నువ్వు సహాయం చేస్తున్నావని విన్నాను. మాకు కూడా సహాయం చేయగలవా!
మీకేం కావాలో చెప్పండి. నేను చేయగలిగింది చేస్తాను. మీ కుమార్తె వివాహానికి సహాయం చేస్తాను.
రాజు ఆ కుటుంబానికి 1100 రూపాయలు, 50 కిలోల బియ్యం, ఒక సీలింగు ఫ్యాను యిచ్చాడు.

# రాజు


రాజు పెళ్ళిళ్లకు సహాయం చేయడమే కాకుండా కోవిడ్ సమయంలో 2500 మాస్కులు పంపిణీచేసాడు.
మాస్కు లేకుండా బయట తిరగ వద్దు. మా దగ్గర ఒక మాస్కు తీసుకోండి. అనారోగ్యం బారిన పడకండి.
ధన్యవాదాలు రాజు !


ధంగు రోడ్డులో వంతెన పాడైనప్పుడు రాజు దానికి మరమ్మత్తులు చేయించాడు.
రాజు వంతెన మరమ్మత్తులకు తాను పొదుపుచేసిన డబ్బు నుండి 30,000 రూపాయలు ఇచ్చినందుకు అతడికి చాలా కృతజ్ఞతలు.


ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి రాజు గురించి ఆకాశవాణి కార్యక్రమాల్లో మాట్లాడిన తరువాత రాజును చూడడానికి చాలామంది వచ్చేవారు.
రాజు నువ్వు మాకు గొప్ప స్ఫూర్తి.
నువ్వు మాకు అందించిన మనందరం సహాయానికి మేం ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాం.


మన మందరం యివన్నీ చేయగలం. పెద్ద పనులు సాధించడానికి కొంచెం ప్రయత్నం, కరుణ ఉండాలి.

# న్యురంగ్ మీనా


గుర్మీత్ ! నువ్వు ఏదో కథల పుస్తకం చదువుతున్నట్టున్నావు. నీ చేతిలో ఉన్నది పాఠ్యపుస్తకంలా లేదు.
సారీ సర్. మీరు వచ్చే వరకు గ్రంథాలయం నుండి తెచ్చిన పుస్తకం చదువుకుంటున్నాను. ఇప్పుడు ఆ పుస్తకం పక్కన పెట్టేస్తాను.


గ్రంథాలయం లోని పుస్తకాలు చదువుతున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోజు మనసులో మాట కథ అరుణాచల్ ప్రదేశ్కు సంబంధించింది. అందులో గ్రంథాలయాల గురించి చాలా విషయాలు ఉన్నాయి.
ఆ కథ మాకు చెప్పండి సర్.


న్యురంగ్ మీనా అరుణాచల ప్రదేశ్ లోని నిర్జులి ప్రాంతంలో రాయో అనే చిన్న గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని.


మీనాకు విద్యారంగం మీద, మహిళా సాధికారత పైన చాలా ఆసక్తి ఉంది. ఆమె ' న్యురాంగ్ లెర్నింగ్ ఇన్స్టిట్యూట్ అనే స్వచ్ఛంద సంస్థను 2014లో ప్రారంభించారు.
అమ్మా! నాకు చిన్న వయసులోనే వివాహమైంది. నా భర్త మరణించాడు. నేను ఒక్కదానిని కుటుంబాన్ని ఎలా పోషించేది?
ఆందోళన వద్దు. మేము నీకు సాయం చేస్తాం.
ఆమె తన సంస్థ ద్వారా సమాజంలోని మూఢ నమ్మకాల వల్ల, బలవంతపు పెళ్ళిళ్ల వల్ల, బహుభార్యత్వం వల్ల, బాల్య వివాహాల వల్ల అనేక కష్టాలు అనుభవిస్తున్న స్త్రీలకు చాలా సహాయం చేస్తోంది.

# న్యురంగ్ మీనా




* ఐజ్వాల్ మిజోరం రాజధాని. మన దేశంలో అత్యధిక అక్షరాస్యత గల నగరం.

# మనసులో మాట


మీనా ! పుస్తకాలు తీసుకువెళ్ళిన వారు తిరిగి ఇవ్వకపోతే ?
సరే. ఏమైనా వారు దానివల్ల ప్రయోజనం పొందుతున్నారు కదా. మనం ఇది ప్రారంభించింది ప్రజలకు ఉపయోగపడాలనే కదా.
అది సహృదయంతో కూడిన ఆలోచన.


మీనా, దేవాంగ్ ల ప్రయత్నాన్ని చాలా మంది ప్రజలు మెచ్చుకొని వారికి తమ మద్దతు అందించారు.
మీనా ! ఇవి నా పిల్లల పాఠ్య పుస్తకాలు. మీ గ్రంథాలయానికి వీటిని విరాళంగా ఇస్తున్నాను.
ధన్యవాదాలు.
వారికి గ్రంథాలయానికి పుస్తకాలు కొనడానికి విరాళాలు కూడా అందాయి.


చదవడం అనే మంచి అలవాటు ప్రజల్లో అక్షరాస్యతను, జ్ఞానాన్ని పెంపొందించి, పిల్లలు బాగా అభివృద్ధి సాధించేలా తోడ్పడుతుంది.
మా ప్రియమైన అరుణాచల్ ప్రజలారా ! దీని గురించి ఆలోచించండి. ప్రభుత్వం మాత్రమే ఏదో చేయాలని కాదు. మనం ఎందుకు వెనుకబడి ఉన్నామో వ్యక్తులుగా, ఈ రాష్ట్ర పౌరులుగా అలోచించాలి. ఎవరినో నిందించడం కాకుండా ఏదైనా పని చేసి చూపించాలి.
0:35/4:13
రాష్ట్ర వ్యాప్తంగా చాలా గ్రంథాలయాలు నెలకొల్పాలని మీనా ఆశాభావంతో ఉంది. ఆమె ప్రయత్నాలు దేశ వ్యాప్తంగా చాలా మందికి స్ఫూర్తిదాయకం.


పోన్ మరియప్పన్
సుజిత్ ! నువ్వు క్షవరం చేయించుకున్నట్టున్నావు.
హహ! ఇది సరికొత్త స్టయిల్ మాస్టారు.
సార్ ! సుజిత్ సినిమా నటుల్లా కనిపించడానికి ప్రయత్నిస్తున్నాడు.
నువ్వు పోన్ మరియప్పన్ క్షౌరశాలకు వెళ్తే నీ జుట్టును అందంగా తయారుచేస్తారు. చాలా మంచి పుస్తకాలు అక్కడ ఉంటాయి. మన ప్రధానమంత్రి గారు అతని ఉదంతం ఆకాశవాణి ప్రసంగాల్లో వినిపించాక అతడి పేరు మారుమోగిపోతోంది.
పోన్ మరియప్పన్ తమిళనాడు లోని తూత్తుకుడి పట్టణానికి చెందిన వాడు. అతడు 8వ తరగతిలో ఉండగా -
అబ్బాయి, నువ్వు కూడా మన కుటుంబం కోసం సంపాదించవలసిన అవసరం ఉంది. ఒక్కనా సంపాదనతో ఇల్లు గడవడం కష్టగా వుంది.
నాన్న! ఆందోళన చెందకండి. నేను కూడా పనిచేసాను.
నాకు పుస్తకాలు అంటే చాలా ఇష్టం. నేను చదువుకోవాలి. కాని నాన్నకు సాయంచేయాలి.
పోన్మరియప్పన్ ఒక హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ప్రారంభించి సంపాదిస్తున్నాడు.
విద్యావంతుల్ని చూసినప్పుడల్లా నా జీవితంలో నేను ఏదో కోల్పోయినట్టు అనిపిస్తుంది. నా సెలూన్ కేవలంహెయిర్ కటింగ్ కోసం మనుషులు వచ్చే ప్రదేశంలా గాక దీనికి ఏదో ప్రత్యేకత ఉండాలి.

# మనసులో మాట




*తిరుక్కురళ్ తిరువళ్ళువార్ రచించిన ఒక ప్రాచీన తమిళ గ్రంథం.

# కామెగౌడ



పాఠశాలలో అది విరామ సమయం.
లక్ష్మి ! ఏం చేస్తున్నావు?
పిచ్చుకలతో ఆడుకుంటున్నాను. వాతావరణం చాలా వేడిగా ఉంది. వాటికి దాహం ఎక్కువగా ఉంటుంది.
పారుల్ ఆమెకు సహాయం చేద్దామనుకున్నాడు. వెంటనే కొద్దిమంది విద్యార్థులు పాత్రల్లో నీళ్ళు నింపి పెట్టారు.
ఏం చేస్తున్నారు మీరు?
పక్షులకు నీళ్లు పెడుతున్నాం మాస్టారు.
ఈ వేడి వాతావరణంలో అవి చాలా దాహంతో ఉన్నట్టున్నాయి. మనం వాటికి సహాయం చేయగలమని అనిపించింది. ఇంతకంటే ఎక్కువగా మనం ఏంచేయగలం !
లక్ష్మి ! ఇది చాలా గొప్ప ఔదార్యం. మనుషులు చెయ్యాలనుకుంటే సృష్టిలోని ఇతర ప్రాణుల క్షేమం కోసం చాలా పనులు చేయగలరు. రా! వచ్చి కూర్చో. నేను నీకు కామెగౌడ గురించి చెబుతాను. మన్కీ బాత్లో మన ప్రధానమంత్రి గారు కూడా అతణ్ని ప్రశంసించారు.
కర్ణాటక రాష్ట్రంలో మాండ్య జిల్లాలోని దాసనదొడ్డి గ్రామంలో కామెగౌడ ఒక గొర్రెల కాపరి.
వేగం... వేగం... తొందరగా రా. శాంతా నీవు ఎప్పుడూ వెనకే ఉంటున్నావు.

# మనసులో మాట


కామెగౌడ రోజులో ఎక్కువ కాలం కుందూరు కొండ సమీపంలోని పచ్చిక బయళ్ళల్లో పశువుల్ని మేపడంలోనే గడుపుతుంటాడు. ఒక రోజు -
బాగా ఎండగా ఉంది. ఈ కొండ మీద చుక్క నీళ్ళు కూడా లేవు.
అప్పుడు -
చాలా అలిసిపోయినట్టున్నాయి. నాలాగే వీటికి దాహంగా ఉంటుంది గదా. నేను ఊళ్ళోకి రెండు గంటల్లో మా గొర్రెలతో వెళ్ళి నీళ్ళు త్రాగగలను. కాని ఈ అల్పప్రాణుల సంగతి ఏంటి?
ఈ ఆలోచన చాలా రోజుల వరకు కామెగాడ మనసులో ఉండేది.
నేను ఒక పెద్ద కందకం త్రవ్వి నీళ్ళతో నింపుతాను. ఈ జంతువులకు ఇక ముందు దాహం బాధ ఉండదు.
అతడు ఎన్ని గోతులు ఎలా త్రవ్వగలడు? కొన్ని గంటల్లోనే నీరు ఆవిరైపోవడం లెక భూమిలోకి ఇంకిపోవడమో జరుగుతుంది.
చాలాసేపు ఆలోచించాక –
కమలా ! నాకు బాధగా వుంది. చెటువు తవ్వడానికి కావలసిన పరికరాలు కొనడానికి మిమ్మల్ని అమ్మక తప్పడం లేదు. మీవంటి జంతువులకు నేను సహాయం చేయడానికి ఇదొక్కటే మార్గం.
వెంటనే, కామెగౌడ ఎక్కువ తేమ గల ప్రదేశాన్ని ఎంపికచేసుకొని అక్కడ త్రవ్వడం ప్రారంభించాడు. కాని -
ఇప్పటికి 15 రోజులయింది. ఇంకా లోతుగా వెళ్ళలేం. మరికొన్ని గొర్రెల్ని అమ్మాలి. జెసిబి. ని అద్దెకు తెచ్చుకోవాలి. అదొక్కటే నాముందున్న దారి.

# కామెగౌడ



కొన్ని నెలలు బాగా శ్రమించాక -
ఇప్పుడు నేను చేయవలసిందల్లా ఋతుపవనాల కోసం ఎదురుచూడడమే. వరుణ దేవుడు కరుణిస్తే ఈ చెరువు పూర్తిగా నిండిపోతుంది.
కొద్ది కాలంలోనే -
నా కళ్ళను నేనే నమ్మలేకపోతున్నాను. నా ప్రియ ప్రాణుల్లారా ! బాగా నీరు త్రాగండి. ఇదంతా మీ కోసమే.
పశువులు, గొర్రెలు, మేకలు, క్రూర జంతువులు కూడా అక్కడకు అక్కడకు వచ్చి చెరువు నీళ్ళు త్రాగేవి.
ఇది ప్రారంభం మాత్రమే. ఆ తరవాత 40 ఏళ్ళలో కామెగౌడ 15 లక్షలు ఖర్చు చేసి 16 చెరువులు త్రవ్వించాడు. కర్ణాటక చెరువుల మనిషిగా పేరు పొందాడు. ఒక రోజు -
నేనొక విలేకరిని. మీ గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను. ఈ చెరువుల ప్రత్యేకత ఏమిటో వివరిస్తారా?
కొండమీద నుంచి వర్షం నీరు క్రిందకు ప్రవహించి చెరువులు నిండిపోతాయి. ఒకటి నిండగానే రెండో చెరువులోకి నీరు ప్రవహిస్తుంది. ఇవన్నీ ఒక దానితో ఒకటి అనుసంధానమై ఉన్నాయి. వేసవిలో కూడా ఇవి ఎండిపోవు.
చెరువుల తవ్వకంతో పాటు కామెగౌడ ఆ కొండ ప్రాంతంలో కొన్ని వేల చెట్లను నాటి ఆరటి తోటలను పెంచాడు. ఆ ప్రాంతం పూర్తిగా మారిపోయింది.
కామెగౌడ సాధించిన అద్భుత కార్యాలకు అతనికి బసవశ్రీ పురస్కారం, కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారం లభించాయి.
ఈ బహుమతి ధనాన్ని మరిన్ని చెరువుల త్రవ్వకానికి, చెట్లు నాటడానికి వినియోగిస్తాను.
కామెగౌడ అక్టోబరు 22లో తన 88వ ఏట మరణించాడు. చివరి క్షణాలదాకా ఆయన ఈ పనిని కొనసాగించాడు. ఒక చిన్న గ్రామానికి చెందిన సాధారణ వ్యక్తి కథ దేశ వ్యాప్తంగా పర్యావరణ వేత్తలకు గొప్పస్ఫూర్తిని కలిగించింది.

# ప్రదీప్ సంగ్వాస్




*సూరజ్ తాల్ హిమాచల్ ప్రదేశ్ లో ఒక ప్రసిద్ధమైన సరస్సు.

*గడ్డి ప్రజలు హిమాచల్ ప్రదేశ్ లో ఒక గ్రామీణ తెగ.

# ప్రదీప్ సంగ్వాస్




*మనాలి లోని ఒక ప్రసిద్ధ జలపాతం.

# మనసులో మాట


ఇవి చాలా బాధ కలిగించే రోజులు.
హిమాలయాలను పరిశుభ్రం చేయాలంటే ఒక జీవిత కాలం పడుతుంది.
కాని ప్రదీప్, అతని బృందం వారు చేపట్టిన పనిని విరమించు కోవాలనుకోలేదు.
మనం కలిసి పనిచేస్తే సాధించగలం. దూరంగా నాకు వెలుగు కనిపిస్తోంది.
ప్రదీప్, నేను మరోక సంచి తీసుకుంటాను.
ప్రజల సహకారంతో వారు వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను హిమాలయ ప్రాంతాల్లోని గ్రామాల్లో నెలకొల్పారు.
వ్యర్థాలను తొలగించడం వల్ల ఈ ప్రాంతాలు సురక్షిత ప్రదేశాలు కావడమే కాకుండా స్థానికులకు ఈ కార్యక్రమం వల్ల ఉపాధి కూడా ఏర్పడుతుంది.
ప్రదీప్ అటువంటి కేంద్రములు మరికొన్ని ప్రారంభించాలని నిర్ణయించాడు.
హిమాలయాల పరిరక్షణ సంస్థ వేలాది మొక్కలను నాటింది. 8 లక్షల కేజీల వ్యర్థాలను ఇప్పటి వరకు నిర్మూలించింది.
నేను ఈ పని ప్రార:భించిన నాటి నుండి వెనక్కి చూడలేదు. ఇంకా చేయవలసింది చాలా ఉంది. ఇప్పటికి ఉపరితలాన్నే స్పృశించాం.




*లోనావాలా మహారాష్ట్రలో ముంబాయి సమీపంలో ఉంది.


నాన్నగారు మనల్ని వదిలి దూరం వెళ్ళారు కదా! ఆ పర్వతాల పట్ల అంత ఆసక్తి దేనికి?
మనం కూడా వెళ్ళి చూసి వద్దాం.
తన కుమార్తె తనకు తానుగా పర్వతాలను అధిరోహించడమనే అనుభవాన్ని పొందడానికి ఇది తగిన సమయమని కామ్య తల్లి భావించింది.
వెంటనే –
అద్భుతంగా ఉంది కదా !
ప్రపంచం పై కప్పును చూస్తునట్టుంది.
ఏడేళ్ళ ప్రాయంలో కామ్య ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చంద్రశిల శిఖరాన్ని ఎక్క గలిగింది.
రెండేళ్ల తరవాత కామ్య లడక్లోని మౌంట్ స్టాక్ కాంగ్రిని అధిరోహించింది.
ఇది నా మొదటి 6,000 మీటర్ల పర్వతారోహణ.
హురే !
వెంటనే కామ్య వ్యక్తిగతంగా పర్వతారోహణ మిషన్ అనే పెద్ద సాహసం ప్రారంభించింది.
కామ్య తన ప్రయత్నాన్ని మిషన్ సాహస్గా పేర్కొన్నది. అది అన్వేషకుడి "గ్రాండ్స్లామ్" గా ప్రసిద్ధి పొందింది.
అది అన్వేషకుడి "గ్రాండ్స్లామ్" గా ప్రసిద్ధి పొందింది.

# కామ్యా కార్తికేయన్


2022 నాటికి 7 పర్వత శిఖరాల్లో ఐదింటిని కామ్య అధిరోహించింది.
TANZANIA
ఆఫ్రికాలోని అతి ఎత్తైన శిఖరం మౌంట్ కిలిమంజారో.
ఐరోపా ఖండంలోని అతి ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్.
ఆస్ట్రేలియాలోని అతి ఎత్తైన శిఖరం మౌంట్ కోషియస్ జ్కో,
దక్షిణ అమెరికాలోని అతి ఎత్తైన శిఖరం మౌంట్ అకంకాగ్వా.
ఉత్తర మెరికాలోని అతి ఎత్తైన శిఖరం మౌంట్ డెనాలి.
అకంకాగ్వా, ఎల్బ్రస్ శిఖరాలను అతి చిన్న వయసులో అధిరోహించిన వ్యక్తిగా ఆమె విజయం నమోదయింది.
పర్వతారోహణలో ధృడమైన సంకల్పానికి, ఆమె సాధించిన అసంఖ్యాక విజయాలకు భారత ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని ప్రదానం చేసింది.
(NIC)
BARAMULLA
పర్వతాల పట్ల ప్రేమతో ఒక కుటుంబ సాహసయాత్రగా ప్రారంభమైన ఈ ప్రయత్నం చరిత్ర సృష్టించింది. కామ్య అత్యున్నత శిఖరాలను అధిరోహించి అనేక రికార్డులు నమోదు చేసుకుంది. ఆ సాహస యాత్ర ఇంకా సాగుతూంది.

# అన్వి జంజరుకియా




డౌన్స్ సిండ్రోమ్ పుట్టుకతో వచ్చే ఒక లోపం. శారీరకంగానూ, తెలివితేటల పరంగానూ అభివృద్ధి చాలా ఆలశ్యమవుతుంది.

# అన్వి జంజరుకియా


అన్వి పెరిగి పెద్దదవుతున్నా తన వయసు పిల్లలు సులువుగా చేయగలిగే పనులు చేయడానికి దాలా ఇబ్బంది పడేది.
నాతో ఏదో ఒకటి చెప్పు. మాట్లాడు. నువ్వు ఎప్పుడు మాట్లాడడం ప్రారంభిస్తావు?
అన్వి 10 ఏళ్ళ వయసులో ఉండగ ఒక అద్భుతం.
నీకు అది కనిపిస్తోందా?
ఆ . . . .
చూడు ఆమె ఎలా కదులుతోందో. బహుశా యోగా నేర్చుకోగలదు..
నీ ఆలోచన బాగుంది. అది ఆరోగ్యానికి కూడా బాగా తోడ్పడుతుంది.
అవని కోరికపై అన్వి చదువుతున్న పాఠశాలలోని నమ్రత అనే యోగా శిక్షకురాలు అన్వికి యోగా నేర్పడం ప్రారంభించింది.
నీ పాదాలవైపు వంగడానికి నెమ్మదిగ ప్రయత్నించు.

# మనసులో మాట



కొన్ని వారాల తరువాత . .
ఎలా సాగుతోంది?
ఆమెకు కష్టంగానే ఉంది. కాని పట్టుదలగా ప్రయత్నిస్తోంది.
ప్రతి రోజు ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట అన్వి యోగాభ్యాసం చేస్తోంది. ఒక రోజు -
అమ్మా...
యోగా పోటీలో అన్వి మొదటి బహుమతి గెలుచుకుంది.
నేను నమ్మలేకపోతున్నాను. చాల సంతోషంగా ఉంది.
తరువాతి మూడేళ్లలో, అన్వీ జాతీయ స్థాయి పోటీలలో మూడు బంగారు మరియు రెండు కాంస్య పతకాలతో సహా 51 పతకాలను గెలుచుకుంది. డిసెంబర్ 2021లో -
అంగవైకల్యం ఉన్న ఆ బాలిక సృజనాత్మక ప్రతిభకు జాతీయ పురస్కారం లభించింది
2022 జనవరిలో అన్వికి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం లభించింది. కొన్ని నెలల తరవాత ప్రధానమంత్రి కార్యాలయం నుండి వారిని కలవమని పిలుపు వచ్చినపుడు ఆమె కల వాస్తవమైంది.
నువ్వు దేశం గర్వించేలా సాధించావు. నీ ముందర ఉజ్వల భవిష్యత్తు ఉంది.
ధన్యవాదాలు సర్.
ప్రధానమంత్రి గారితో పాటు యోగాసనాల్లో పాల్గొనాలని ఆమె ఆకాంక్ష.





# మనసులో మాట

## మొదటి సంచిక

ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రజలతో నేరుగా మాట్లాడుతూ తన మనసులోని భావాలను వారితో పంచుకోవడానికి ఒక వేదికగా ఆకాశవాణిలో 2014 అక్టోబరు 3న 'మనసులో మాట' కార్యక్రమం ప్రారంభించారు.

ఏప్రిల్ 2023 నాటికి 100 కథనాలు పూర్తయ్యాయి. వాటి ద్వారా సాధారణ పౌరులు సాధించిన అద్భుతమైన స్ఫూర్తిదాయకమైన కార్యాలను ప్రజలముందుకు తీసుకువచ్చారు. కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు సాధించిన ఘనకార్యాల గురించి మాట్లాడారు. అంగవైకల్యాన్ని, పేదరికాన్ని, నిస్సహాయతను జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిని ప్రస్తావించారు. వారందరూ అసంఖ్యాక ప్రజల్ని ఆకర్షించి, వారికి ప్రేరణ నిచ్చి, అసాధ్యమైన లక్ష్యాలు సాధించేలా చేయగలిగారు.

కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖతో కలిపి అమర్ చిత్ర కథ 'మనసులో మాట'లోని ఎంపిక చేసిన 12 కామిక్ సీరిస్ ను సమర్పిస్తున్నది.



₹90

ISBN 978-81-19242-24-5